ప్రకాశం జిల్లా తేదీ:10.10.2025

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పామూరు మరియు కనిగిరిలో పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలలో డాగ్ స్క్వాడ్ పేలుడు పదార్థాలు, గంజాయి కనుగొనేందుకు జాగిలం-చీతతో పాటు స్థానిక పామూరు మరియు కనిగిరి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పామూరు ఆర్టీసీ బస్టాండ్ మరియు పార్శిల్ సెంటర్ లలో అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అనుమానాస్పద వస్తువులు, లగేజీలను మరియు పార్కింగ్ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

కనిగిరిలో RTC కార్గో పాయింట్, కార్ స్టాండ్, మరియు మంగళమాన్యం, దరువు, గార్లపేట ప్రాంతాలలో ఉన్న గంజాయి వ్యాపారుల అనుమానిత ఇళ్లలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. క్రాంతి మరియు నవత ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో కూడా తనిఖీలు నిర్వహించారు.

పామూరు మరియు కనిగిరి బస్టాండ్ లోపల ప్రయాణీకుల బ్యాగులను పరిశీలించగా, అనుమానం కలిగిన ప్రయాణికుల బ్యాగులను ఓపెన్ చేయించి చెక్ చేశారు. అలాగే, అనుమానాస్పదంగా కనిపించిన ప్రయాణికుల గుర్తింపు కార్డులపై ఉన్న చిరునామాలను పరిశీలించి వారి వివరాలను సేకరించారు.

బస్టాండ్ లోని పార్సిల్ సర్వీస్ సెంటర్‌లను తనిఖీ చేసిన పోలీసులు, నిబంధనలకు విరుద్ధంగా వచ్చే పార్సిళ్లను స్వీకరించవద్దని అక్కడి సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద పార్సిళ్లు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పోలీసులకు ప్రజలు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పటిష్టమైన భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ తనిఖీలలో పామూరు ఇన్స్పెక్టర్ భీమా నాయక్, కనిగిరి ఇన్స్పెక్టర్ ఖాజావలి, పామూరు ఎస్సై కిషోర్, కనిగిరి ఎస్సై శ్రీరామ్, డాగ్ హ్యాండ్లర్ విద్య సాగర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.












